


అర్జున్ సమాచారం

PRGI NO: TGTEL/25/A5314

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | గురువారం 23, జులై 2026 | సంపుటి :1 సంచిక : 199 | పేజీలు : 8 , వెల.2.00


2

## ప్రధాని మోదీతో శరద్ పవార్, సుప్రియా సూలే భేటీ..

ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) అధినేత శరద్ పవార్, ఆయన కూతురు, పార్టీ ఎంపీ సుప్రియా సూలే బుధవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఈ భేటీతో మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది.


2

## మా సమయాన్ని వృథా చేయకండి.. వీడియోలు చూసే టైమ్ లేదు: సుప్రీంకోర్టు

కాక్రోచ్ జనతాపార్టీ (జజీపా) నిరసనకారుల విషయంలో ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై జోక్యం చేసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.


2

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి.. పోలీస్ కానిస్టేబుల్ మృతి..

జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఉగ్రవాదులు పోలీసులపై కాల్పులు జరిపిన ఘటనలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. సంఘటనకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన వివరాల మేరకు.. లాల్‌చౌక్‌లో అమరనాథ్ యాత్ర సెక్యూరిటీ డ్యూటీలో ఉన్న పోలీసులపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు.



# లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదు..



అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు.

వార్త 2లో

దేశాన్ని దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం

నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

నిరసన తెలపడం రాజ్యాంగంలో కల్పించిన హక్కు

రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు

దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదు

ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం

మోదీని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత..

### బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్ట్

గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

2



2

## మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు.. లోక్‌సభ నుంచి టీఎంసీ ఎంపీ సస్పెన్షన్..

లోక్‌సభ సమావేశాల సందర్భంగా మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో టీఎంసీ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై సస్పెన్షన్ వేటు పడింది.

## రామచందర్ రావును వెంటనే విడుదల చేయాలి: బండి సంజయ్

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆయనను అరెస్ట్ చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే భేషరతుగా రామచందర్ రావును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి తీరు దారుణంగా ఉందని ధ్వజమెత్తారు.

2


## గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు తెలంగాణ రక్షణ సేన అండ: కవిత

గిగ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు, డ్రైవర్లను అగ్రిగేటర్ సంస్థలు మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో మాట్లాడి వాళ్లకు న్యాయం చేయాలని అన్నారు.

2


## ఆస్పత్రి నుంచి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి డిశ్చార్జ

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్ కేసులో ఉదయ్ ఆత్మహత్యాయత్నా నికి పాల్పడిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందిన ఉదయ్ డిశ్చార్జ్ అయ్యారు.

2


# ప్రధాని మోదీతో శరద్ పవార్, సుప్రియా సూలే భేటీ..

## ఎన్డీఏకు మద్దతు ఇవ్వబోతున్నారా..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) అధినేత శరద్ పవార్, ఆయన కూతురు, పార్టీ ఎంపీ సుప్రియా సూలే బుధవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఈ భేటీతో మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) భవిష్యత్తులో ఎన్డీఏకు మద్దతు ఇవ్వొచ్చనే ఊహాగానాలు మళ్లీ తెరపైకి వచ్చాయిపార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలోనే ఈ సమావేశం జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ భేటీలో ఏ అంశాలు చర్చించారనే విషయాన్ని ఇరు పక్షాలు అధికారికంగా వెల్లడించలేదు. కేంద్రం తీసుకువస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు ఎన్సీపీ (ఎస్పీ) కొన్ని షరతులతో కూడిన మద్దతు ఇవ్వొచ్చని వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ–పవార్ భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది . అయితే పార్టీ ఎన్డీఏలో చేరుతున్నట్లు అధికారిక ప్రకటన ఏదీ లేదు. ఈ సమావేశం మర్యాదపూర్వక భేటీయా? లేక భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సంకేతమా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం రాజకీయ వర్గాలు ఈ భేటీపై ఆసక్తిగా చర్చిస్తున్నాయి.

# లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదు..

## దేశాన్ని దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం

## నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో

## పార్టీ సిద్ధం

## మోదీని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందాం




## విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

## నిరసన తెలపడం రాజ్యాంగంలో కల్పించిన హక్కు

## రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు

## దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదు

## ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

## మోదీపై పోరాటానికి కాంగ్రెస్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వికారాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. పేపర్ లీక్‌పై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకున్నారని.. రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు చిందిందన్నారు. దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నా సోనియా గాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని.. మంత్రి పదవి కూడా చేపట్టలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు. 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడి విద్యార్థుల ప్రాణాలు బలిగొందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందని.. అప్పుడే ఆ సంస్థపై క్రిమినల్ కేసులు పెట్టి ఉంటే ఇప్పుడు ఇలా జరిగి ఉండేది కాదన్నారు. నీట్ పరీక్ష నిర్వహించడంతో దొంగతనం చేయొచ్చన్న ధైర్యం వాళ్లకు వచ్చిందని విమర్శించారు. జదీూజులో జరిగిన అక్రమాలు, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై విద్యార్థులు నిరసన తెలిపారన్నారు. లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదని.. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. యువత పక్షాన నిలిచి మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అందరం కలిసి పోరాటం చేసి మోదీని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మా సమయాన్ని వృథా చేయకండి.. వీడియోలు చూసే టైమ్ లేదు: సుప్రీంకోర్టు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాక్రోచ్ జనతాపార్టీ (జజీూ) నిరసనకారుల విషయంలో ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై జోక్యం చేసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది నిరసన వీడియోల గురించి ప్రస్తావించగా.. 'మా సమయాన్ని వృథా చేయకండి' అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది నిరసనకారులపై పోలీసులు అతిగా బలప్రయోగం చేశారని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా.. 'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. కాగా, అంతకు ముందు ఈ పిటిషన్ అత్యవసర విచారణకు ఢిల్లీ హైకోర్టు కూడా నిరాకరించింది. ఈ అంశంలోకి తమను లాగొద్దని సూచించింది. దీంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చలో పార్లమెంట్' హింసాత్మకంగా మారింది. పోలీసులు టియర్ గ్యాస్, లాఠీచార్జ్‌కు దిగారు. ఈ ఘటనలో పలువురు నిరసనకారులు, పోలీసులు గాయపడ్డారు. అనేక మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నిరసనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి.. పోలీస్ కానిస్టేబుల్ మృతి..

ఇంటర్‌నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఉగ్రవాదులు పోలీసులపై కాల్పులు జరిపిన ఘటనలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. సంఘటనకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో అనంత్‌నాగ్‌లోని లాల్‌చౌక్‌లో అమరనాథ్ యాత్ర సెక్యూరిటీ డ్యూటీలో ఉన్న పోలీసులపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో హెడ్‌కానిస్టేబుల్ ఆశిఖ్ హుస్సేన్ ఖురేషీ తీవ్రంగా గాయపడ్డారు. తోటి పోలీసులు ఆయనను హుటాహుటిన అనంత్‌నాగ్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రికి తరలించారు. ఖురేషీని పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ 'ది రెసిస్టన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తం అయ్యాయి. దాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి.

# బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత..

## బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్ట్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ నాయకుల అరెస్టుపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసం ఎదుట నిన్న (మంగళవారం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేశారు. దీనికి నిరసనగా బీజేపీ అగ్రనేతలు గాంధీభవన్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో హై టెన్షన్ నెలకొంది.

### కరీంనగర్‌లో బండి సంజయ్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ఇక, కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నేతలను అడ్డుకునే క్రమంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో ఆఫీసు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తత కొనసాగింది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. రాష్ట్రంలో ఒకే రోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయం, కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపడుతున్నారు.

# గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు తెలంగాణ రక్షణ సేన అండ: కవిత

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

గిగ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు, డ్రైవర్లను అగ్రిగేటర్ సంస్థలు మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో మాట్లాడి వాళ్లకు న్యాయం చేయాలని అన్నారు. స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది గిగ్ వర్కర్లు, డ్రైవర్లు రోజంతా కష్టపడినా వారికి ఒక్క పైసా మిగలటం లేదని తెలిపారు. మూడేళ్లుగా రేట్లు పెంచాలని వాళ్లు అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కవిత విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో మాట్లాడాలన్నారు. వాళ్లకు మంచి రేట్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ సమస్యలు తీర్చాలంటూ ఈరోజు మధ్యాహ్నం వరకు గిగ్ వర్కర్లు, డ్రైవర్లు బ్రేక్ డౌన్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఆందోళన చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం ముందే చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్ల వైపు ఉండి వాళ్ల సమస్యలు వెంటనే తీర్చాలని కవిత డిమాండ్ చేశారు.

# మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు.. లోక్‌సభ నుంచి టీఎంసీ ఎంపీ సస్పెన్షన్..

ఇంటర్‌నెట్ డెస్క్:

లోక్‌సభ సమావేశాల సందర్భంగా మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో టీఎంసీ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై సస్పెన్షన్ వేటు పడింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి కల్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ వాయిదా పడిన తర్వాత టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీకి.. మాజీ టీఎంసీ సభ్యులు కకోలి ఘోష్ దస్తీదార్, శతాబ్ది రాయ్, మితాలి బాగ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కల్యాణ్ బెనర్జీ తమను ఉద్దేశించి అసభ్యకరమైన భాష వాడారని, దూషించారని ఆరోపిస్తూ సదరు మహిళా ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత ప్రిసైడింగ్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి ఈ ఫిర్యాదును ప్రస్తావించారు. బెనర్జీ వ్యాఖ్యలు సభ గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కల్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేయాలంటూ ప్రవేశ పెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా... కల్యాణ్ బెనర్జీని సభ నుంచి సస్పెండ్ చేశారు.



# ఆస్పత్రి నుంచి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి డిశ్చార్జ్

హైదరాబాద్,

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్ కేసులో ఉదయ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందిన ఉదయ్ ఈరోజు(బుధవారం) డిశ్చార్జ్ అయ్యారు. ఉదయ్ పేరుతో సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆయన కోలుకున్న తర్వాత వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. మరోవైపు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేవేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఉదయ్ కృష్ణారెడ్డి ఆశ్రయించారు. ట్రైనీ ఐపీఎస్ క్వాష్ పిటిషన్‌పై సోమవారం(జులై 27) విచారణ చేపడతామని న్యాయస్థానం తెలిపింది. అప్పటి వరకు ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరగా.. అందుకు హైకోర్టు నిరాకరించింది. కాగా, హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులకు సంబంధించి అత్తాపూర్‌లో నమోదైన కేసును ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఉన్నతాధికారుల నిర్ణయంతో తదుపరి దర్యాప్తును షీటీమ్స్‌కు అప్పగించారు. షీటీమ్స్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో జాతీయ పోలీస్ అకాడమీకి చేరుకున్న షీటీమ్స్ డీసీపీ.. మహిళా ట్రైనీ ఐపీఎస్ వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. పోలీసు అధికారుల సమక్షంలో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.

# రామచందర్ రావును వెంటనే విడుదల చేయాలి: బండి సంజయ్

ఢిల్లీ,

: బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆయనను అరెస్ట్ చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే భేషరతుగా రామచందర్ రావును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి తీరు దారుణంగా ఉందని ధ్వజమెత్తారు. అధికారంలో ఉంటూ పాలకపక్షం ధర్నాలు, నిరసనలతో శాంతిభద్రతలను ఉల్లంఘిస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కార్ తీరుపై జనం నవ్వుకుంటున్నారని బండి సంజయ్ విమర్శించారు. పాలకపక్షం పోకడలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా తమ నేతలు నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తారా? అని ఆగ్రహించారు. నీట్‌పై పార్లమెంట్‌లో తాము చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం కావాలని బండి సంజయ్ సవాల్ చేశారు.

# ప్రజలకు సమర్థంగా సేవలందించాలి

## ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరాలి అధికారులకు పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం



**పెద్దపల్లి,**

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా, నాణ్యంగా అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ గుండారం ఎంపీపీఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములు, రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయం, మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గుండారం ఎంపీపీఎస్. పాఠశాలలో ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు బోధన అందించాలని, ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు పూర్తిస్థాయిలో అలవడేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ బోధన, విద్యార్థుల హాజరు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం, మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆగస్టు 1 నుంచి కొత్త భవనం నుంచే తహసీల్దార్ కార్యాలయ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతీ దశను కచ్చితత్వంతో అమలు చేయాలని ఆదేశించారు. పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములను పరిశీలించిన కలెక్టర్, భూ వివాదాల పరిష్కారం కోసం అసిస్టెంట్ డైరెక్టర్ (ల్యాండ్ సర్వే)ఆధ్వర్యంలో సమగ్ర భూ సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ లేబర్ రూమ్, వ్యాక్సినేషన్ విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రి పనితీరును మెరుగుపరచడంతో పాటు ఓపీ సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య సూచికలను నిర్దేశిత ప్రమాణాల మేరకు అమలు చేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్టాప్ డయేరియా కార్యక్రమం ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్)కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వరలక్ష్మి, జగదీశ్, రామగిరి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పశ్చిమాసియా యుద్ధంతో అమెరికా అడ్వైజరీ జారీ

### ప్రపంచంలోని అమెరికాను పౌరులకు హెచ్చరికలు

### అప్రమత్తంగా ఉండాలని సూచనలు

**వాషింగ్టన్,**

పశ్చిమాసియాలో రోజురోజుకూ ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పౌరులకు 'వరల్డ్‌వైడ్ కాషన్' పేరుతో భద్రతా హెచ్చరిక జారీ చేసింది. అమెరికన్లు విదేశాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించింది. పశ్చిమాసియలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా ప్రయోజనాలు, పౌరులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలను కచ్చితంగా పాటించాలని పౌరులకు సూచించింది. వసరం లేని ప్రయాణాలను నివారించాలని, జనసమ్మర్థ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక వార్తలు, భద్రతా హెచ్చరికలను నిరంతరం గమనించాలని, సమీపంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సూచనలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించింది. గత కొద్ది రోజులుగా ఇరాన్‌పై అమెరికా వరుస దాడులు చేస్తోంది (ఎసజీని జా ఇనీన్గొ÷తిఇబి). ఇరాన్‌లోని పలు కేంద్రాలపై వైమానిక దాడులు చేస్తోంది. అందుకు ప్రతిగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో పలు దేశాల్లో ఉన్న అమెరికా పౌరులు అప్రమత్తంగా ఉండాలని స్టేట్ డిపార్ట్‌మెంట్ హెచ్చరిక జారీ చేసింది.

## పాక్‌తో సింధూనదీ జలాల ఒప్పందం

### ఇప్పుడున్నట్లుగా కొనసగాడం కుదరదు

### కృతనిశ్చయంతో ఉన్న కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ,**

సింధూ జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలోనే మళ్లీ అమల్లోకి వచ్చే అవకాశమే లేదని తెలుస్తోంది. ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించాల్సి వస్తే.. మార్పులు తప్పనిసరి అని భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రదర్శిస్తోంది. అది కూడా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడితేనే సాధ్యమవు తుందని చెబుతోంది. ఈ మేరకు ప్రభుత్వవర్గాలను ఉటంకిస్తూ ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. గతేడాది పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టి బుద్ధి చెప్పింది. ఇరు దేశాల మధ్య ఆరు దశాబ్దాలకుపైగా ఉన్న సింధూజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది . అయితే.. ప్రస్తుతానికి ఆ ఒప్పందం నుంచి వైదొలగాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఏ అంతర్జాతీయ ఒప్పందమైనా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు తేలితే.. ఒక సార్వభౌమ దేశంగా దానిని రద్దు చేసే హక్కు భారత్‌కు ఉందని పేర్కొన్నాయి. సింధూ జలాల విషయంలో భారత నిర్ణయం పాకిస్థాన్ (ఖజీతిబబిజీని) చర్యలపైనే ఆధారపడి ఉంటుందన్నాయి. ఆ ఒప్పందం నిలిపివేసినప్పటి నుంచి ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్.. సింధూ జలాల్లో తమ వాటా తీసుకుంటే తీవ్రపరిణామాలు తప్పవని ప్రేలాపనలు చేస్తోంది. ఒప్పందం నిలిపివేత వల్ల ఆ దేశంలో నీటికొరత ఏర్పడుతోందని చేస్తోన్న ప్రకటనలను భారత్ ఖండిస్తోంది. నీటిని నిల్వ చేసే సామర్థ్యాలు లేకనే భారతదేశాన్ని నిందిస్తూ.. పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్ పదేపదే ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి దాయాది అర్థవంతమైన చర్యలు తీసుకున్న దాఖలాలు ఏవీ లేవన్నాయి. అదీగాక ఐక్యరాజ్యసమితి నిషేధిత జాబితాలో ఉన్న వ్యక్తులు పాక్‌లో బహిరంగ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారని ఎండగట్టాయి. పశ్చిమ నదులైన జీలం, చినాబ్‌లపై జమ్మూకశ్మీర్‌లో నిర్మితమవుతున్న జల విద్యుత్ కేంద్రాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆ ప్రాజెక్టులను ఆలస్యం చేసేందుకు ఒప్పందంలోని వివాదాల పరిష్కారాలకు సంబంధించిన నిబంధనలను పాక్ దుర్వినియోగం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్ , పాకిస్థాన్‌ల మధ్య 1960లో ఒప్పందం కుదిరింది.

## సర్ ప్రక్రియలో ఓటర్లంతా పాల్గొనాలి

### నియోజకవర్గ ప్రజలకు మంత్రి ఉత్తమ్ వినతి

**హైదరాబాద్,**

హుజూర్ నగర్ ఓటర్లు వందకు వందశాతం సర్ ప్రక్రియలో పాల్గొనాలని మంతంరిచ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఈమేరకు ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నాకు ప్రాణ సమానులైన , ఎంతో ప్రియమైన హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ , నా అన్నలు, తమ్ములు, అక్కలు, చెల్లెల్లు అందరకీ నమస్కారం. ఇప్పుడు మీ అందరికీ తెలిసిన విషయమే ఓటరు జాబితా సవరణ కొనసాగుతుంది. ఈ ప్రోగ్రాం లో రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ శ్రద్ధతో పాల్గొనవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ?నేను ఈ విజ్ఞప్తి ద్వారా హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రతి నాయకుడికి, కార్యకర్తకి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ వార్డులలో,మీ గ్రామాలలో, మీ పట్టణాలలో ఓటరు జాబితా సవరణ క్రింద నూటికి నూరు శాతం ఓటర్స్ ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపి భర్తీ చేసే విధంగా మీరు ఈరోజు, రేపు కార్యక్రమం పూర్తి చేయవలసిందిగా మరోమారు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ రాత్రి 8 గంటలకు నేను హుజూర్ నగర్ లోని నా కార్యాలయంలో మీ అందరితో, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఈ విషయాన్ని సమీక్ష చేయబోతున్నాను. అప్పటివరకు మీరు పూర్తి చేయవలసిందిగా నా సవినయ విజ్ఞప్తి అంటూ ఉత్తమ్ కోరారు.

## జిహెచ్‌ఎంసి ఎన్నికల కోసమే ఇళ్ల నాటకం

### ప్రజల నుంచి పదివేల కోట్లు వసూళ్లకు పన్నాగం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శలు

**హైదరాబాద్**

జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తున్నాయనే ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడుతోందని బిజెపి దుయ్యబట్టింది. 7వేల ఇళ్లకు 10వేల దరఖాస్తులు వస్తాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.10వేల చొప్పున తీసుకుంటే ప్రభుత్వానికి రూ.వెయ్యికోట్ల రాబడి వస్తుందని, క్యూర్ పేరుతో ప్రజలకు ప్రభుత్వం పెయిన్ తెస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఎద్దేవా చేశారు. నాంపల్లిలో భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యూర్‌లో శాస్త్రీయ బద్ధమైన పన్నుల విధానం లేదు. ట్యాక్స్ దోపిడీతో ప్రజలపై భారం పడుతుంది. ఈ చట్టాన్ని రెసిడెన్షియల్ అసోసియేషన్లు వ్యతిరేకిస్తున్నాయి. ఇది సరైన చట్టం కాదు. ఎవరితోనూ చర్చించకుండా దీన్ని అమలు చేస్తున్నారు. ÷ాజీవ్ స్వగృహ పేరుతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఇళ్లు అలాగే ఉన్నాయి. వాటికి మరమ్మతులు చేసి పేదలకు ఇవ్వాలి. క్యూర్‌పై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాకే చట్టాన్ని అమలు చేయాలన్నారు. రూ.వెయ్యి కోట్ల కోసం పేదల నుంచి రూ.10వేలు తీసుకోవడం సరికాదని రామచందర్‌రావు అన్నారు.

## అక్రిడేషన్ల కోసం జర్నలిస్టుల ఆందోళన

### చలో కలెక్టరేట్ కార్యక్రమంతో నిరసన

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ యూనియన్ నేతలు

**రాజన్న సిరిసిల్ల,**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న జాప్యంపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టులు మరోసారి గళమెత్తారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొని నిరసన తెలిపారు. ÷ాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో జరిగిన ఈ ఆందోళనలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో నెలల తరబడి ఆలస్యం చేయడం వల్ల అర్హులైన జర్నలిస్టులు ప్రభుత్వ గుర్తింపు, సంక్షేమ పథకాలు, రవాణా సౌకర్యాలు వంటి అనేక ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఆరు నెలలకు బస్సు పాస్‌లను తాత్కాలికంగా పునరుద్ధరించుకోవాల్సిన పరిస్థితి జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులు తమ హక్కుల కోసం వర్షంలో రోడ్డెక్కాల్సి రావడం బాధాకరమని విమర్శించారు. ధర్నా విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి ఆందోళన స్థలానికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలవరాన్ని గాలికి వదిలేసిన జగన్

### ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారు

### మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల

**అమరావతి,**

నీటి ప్రాధాన్యాన్ని టిడిపి వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకూ గుర్తించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు పోలవరం, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఒకవైపు వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థ .. మరోవైపు విధ్వంసమైన ఇరిగేషన్‌ను అప్పగించారంటూ వైసీపీపై విరుచుకుపడ్డారు. నేడు ఇరిగేషన్ శాఖ.. క్యాలెండర్‌ను కూడా రూపొందించుకున్నట్లు తెలిపారు. పోలవరం రాష్ట్రానికి వరం, జీవమన్నారు. 72 శాతం పోలవరాన్ని నాడే పూర్తిచేశామని.. అప్పట్లో టీడీపీ ప్రభుత్వమే కొనసాగి ఉంటే పోలవరం 2021-22 నాటికే పూర్తయ్యేదని చెప్పుకొచ్చారు. 2019లో అధికారంలో ఉన్న నాటి ప్రభుత్వం 17 నెలలు పాటు ప్రాజెక్టును గాలికి వదిలేసిందని మంత్రి విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నాటి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. చివరకు పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను కూడా మళ్లించారని ఆరోపించారు. పోలవరం రీయింబర్స్‌మెంట్ సొమ్ములను కూడా నాటి ప్రభుత్వం దారి మళ్లించిందని మండిపడ్డారు. పోలవరానికి సంబంధించి ఈసీఆర్ఎఫ్ డ్యాం అత్యంత కీలమని.. డ్యాం పనులు 31 శాతం పూర్తయ్యిందని మంత్రి వెల్లడించారు. రైట్, లెఫ్ట్ కనెక్టివిటీని పూర్తిచేయడానికి రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని చెప్పారు. పోలవరం నిర్వాసితులకు ఈ రెండేళ్లలోనేరూ. 2250 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రశ్నార్థకమైన ప్రాజెక్టును తిరిగి కాపాడామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు

## తమ్మినేని భూ ఆక్రమణపై చర్యలు తప్పవు

### వైసిపి ఐదేళ్ల భూభాగోతాలపై పూర్తిస్థాయి విచారణ

### రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

**అమరావతి,**

వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారం భూ అక్రమాలతో తప్పకుండా చర్యలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమి పట్ల చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. గొడ్డలి పార్టీకి రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి అనగాని ధ్వజమెత్తారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే ఆర్ఎస్కేలు అని వెల్లడించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప ఏ ఒక్కరికీ నష్టం చేయవని స్పష్టం చేశారు. డాక్యుమెంట్ రైటర్లను పిలిపించి మాట్లాడితే వారు కూడా దీని పట్ల సానుకూలంగా స్పందించారని అన్నారు. కొందరు కొన్ని రాజకీయ పార్టీల స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కేలు ఓ నూతన సాంకేతిక విధానమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల(ఆర్ఎస్‌కే)ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప ఏ ఒక్కరికీ నష్టం చేయవని స్పష్టంచేశారు. కొన్ని రాజకీయ పార్టీల స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కేలు.. ఒక నూతన సాంకేతిక విధానమని తెలిపారు. గొడ్డలి పార్టీ రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. తమ్మినేని భూ అక్రమాలతో పాటు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమిపై చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపైనా చర్యలు ఉంటాయన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

## హంద్రీనీవాపై వైసిపి నేతల రాజకీయం

### కాలువలపై మొసలి కన్నీరు కార్చొద్దు

### మాజీమంత్రి పరిటాల సునీత హెచ్చరిక

**శ్రీ సత్యసాయి జిల్లా,**

సూపర్ ఎల్‌నినో కాలంలో కూడా చాలా చోట్ల నీటి సమస్యలు ఉన్నా.. చెరువులలో నిండుగా నీరు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది అని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. గత ప్రభుత్వంలో గంప మట్టి కూడా ఎత్తివేయని వైసీపీ నాయకులు.. హంద్రీనీవా గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. హంద్రీనీవా ప్రాజెక్టు పొడవునా ఉన్న చెరువులను ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ పేరుతో ఆదివారం ఆ కాలువను వైసీపీ నేతల బృందం పరిశీలించిన విషయం తెలిసిందే. హంద్రీనీవా కాలువల పరిశీలన పేరుతో వైసీపీ నేతల బృందం పర్యటనపై టీడీపీ నేతలు మండిపడు తున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. హంద్రీనీవా లైనింగ్ పనులలో ఎక్కడ నాసిరకం పనులు జరిగాయని, ఏ కాంట్రాక్టర్ చేశాడో చెప్పండని నిలదీశారు. నాసిరకం పనులు చూపితే అదే కాంట్రాక్టర్‌తో పనులను సరిచేయిస్తాం. క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు నీటితో నిండిన చెరువులను చూసి ఆత్మవిమర్శ చేసుకోండని అంటూ ఎమ్మెల్యే హితవు పలికారు. వైసీపీలో రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి లాంటి నేతలు.. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారని తెలిపారు. వైసీపీ.. పార్టీ మనుగడ కోసం పొరుగు జిల్లాల నుంచి నేతలను పిలిపించుకొని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఘటనపై ఎస్పీతో ఆరా తీసిన హోంమంత్రి

గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడ్డ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఘటనపై జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. విచారణలో నిర్లక్ష్యం వహించిన పోలీసులపైనా చర్యలకు హోం మంత్రి ఆదేశించారు. ఘటన జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడంలో సీఐ ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించారాదని స్పష్టం చేశారు. నేరస్థుల్ని నేరస్థులుగానే చూడాలి తప్ప పార్టీల పరంగా చూడరాదని తేల్చి చెప్పారు. పార్టీల ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉండాలని హోం మంత్రి ఆదేశించారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

## సంపాదకీయం...

# తప్పు ఒప్పుకోవడమే ప్రజాస్వామ్యం

ప్రజలు లేవనెత్తిన సమస్యలపట్ల ప్రభుత్వాలు వెంటనే స్పందించవు. ప్రభుత్వాల తప్పిదాలను ఎత్తిచూపిన సందర్భాల్లో అణచివేతనే ఆయుధంగా వాడుకుంటాయి. సావధానంగా ఆలోచించవలసిన విషయాలను ప్రతిష్ఠగా తీసుకుని రకరకాల ఆరోపణలతో వాటిపై జాతి వ్యతిరేక రంగుపులిమి దారి మళ్లించే ప్రయత్నం చేస్తాయి. ఓట్లేసి గెలిపించాక తమ పాలనపై ప్రశ్నించే హక్కు ప్రజలకు లేదనే భావన మన ప్రభుత్వాల్లో నాటుకుపోయింది. ప్రజా సంఘాలకు, జనసమూహాలకు మంత్రులు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వరు. ఉద్యమాలు లేవనెత్తిన తర్వాతే మంత్రి గారి దర్శనభాగ్యం లభిస్తే అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. వేల మంది దూరప్రాంతాల నుంచి నిరసన స్థలానికి చేరుకోవడం అంటే తమ సమయాన్ని, డబ్బును త్యాగం చేయడమే అవుతుంది. తీరా చేరాక ప్రభుత్వ ఆంక్షలు, పోలీసుల దెబ్బలు ఎదుర్కోవలసిందే. 22 లక్షల మంది ఎన్నో ఆశలతో రాసిన ఆ పరీక్ష 12, మే నాడు రద్దయింది. తట్టుకోలేని వేదనతో ముగ్గురు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. 21, జూన్ నాడు నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించారు. ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లు వస్తున్నారంటూ 15, మే రోజున సిజెఐ సూర్యకాంత్ నేటి నిరుద్యోగ యువత, సామాజిక కార్యకర్తలు పరాన్నజీవులు మాదిరి 'బొద్దింకల్లా (కాక్రోచ్) ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఆయన దానికి సవరణ కూడా ఇచ్చారు. ఆ మాటకు నొచ్చుకున్న యువకుడు అభిజిత్ దీప్కే 16 న కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) అనే సైట్‌ను ఏర్పాటు చేశాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో వారం రోజుల్లోనే దానిలో రెండుకోట్ల మంది అనుచరగణం నమోదు అయింది. 6 జూన్ న సిజెపి నీట్ లీక్‌పై స్పందిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేసింది. ప్రమాదంలో గల్ఫ్ దేశాల భద్రత ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోవడంతో ఆ పార్టీ 20, జూన్ నుండి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని ఆరంభించింది. లడక్ ఉద్యమకారుడైన సోనమ్ వాంగ్‌చుక్ ఈ డిమాండ్‌కు మద్దతుగా 28, జూన్ నుండి నిరాహార దీక్ష ఆరంభించాడు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ ఉండడంతో ఉద్యమ తీవ్రత పెరిగింది. ఈ నెల 18 నాడు సోనమ్‌ను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి హాస్పిటల్‌లో చేర్చారు. అక్కడ ఆయన దీక్ష కొనసాగుతోంది. 20వ తేదీన పార్లమెంట్ సమావేశాలు ఆరంభంలోపాటు సిజెపి 'సంసద్ చలో' పిలుపుతో ఢిల్లీ వేడెక్కింది. చివరకు శాంతియుతంగా సాగుతున్న కాక్రోచ్ పోరు పోలీసుల దాడితో రక్తసిక్తమైంది. ఆ ప్రాంతంలో ఇంటర్‌నెట్ ఆపేసినా యువతను పోలీసులు నిర్దాక్షిణ్యంగా కొడుతున్న తీరు ఎన్నో వీడియోల ద్వారా ప్రపంచానికి తెలిసింది. టియర్ గ్యాస్ వదిలేస్తే అందరూ ఎవరి దారిన వారు పరిగెత్తుకెళుతారు అని పోలీసులు భావించారు. అయితే అక్కడి దృశ్యాలు మాత్రం నయా గాంధీజాన్ని ప్రదర్శించాయి. కొడితే పారిపోతారనుకున్న యువకులు దెబ్బలకు తట్టుకోలేకున్నా 'కొట్టండి! ఇంకా కొట్టండి!' అంటూ అక్కడే నిలబడి పోయారు. అమ్మాయిలు సైతం పోలీసుల లాఠీలకు బెదరలేదు. ఎందరో యువతీ యువకులు వాటికి ఎదురు నిలిచి క్షతగాత్రులయ్యారు. ఒకవైపు వర్షం, మరోవైపు టియర్ గ్యాస్ కళ్ల మంట, పోలీసుల లాఠీ దెబ్బలు.. ఇవేవీ వేలమంది యువతీ యువకులను నిలువరించలేకపోయాయి. ఈ కాలపు సత్యాగ్రహాన్ని వారు ప్రదర్శించారు. ఇదంతా ప్రపంచం దృష్టిలో పడితే పరువు పోతుందనే భయంతో ప్రభుత్వం దిగి వచ్చింది. ప్రభుత్వ ఆహ్వానం మేరకు సిజెపి ప్రతినిధులు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డాను ఆయన నివాసంలో కలిశారు. వారి మధ్య రెండు మార్లు చర్చలు జరిగాయి. వారి డిమాండ్లు నడ్డా నుండి హోం మంత్రి అమిత్ షాకు చేరినట్లు తెలుస్తోంది. అక్కడి నుండి అవి ప్రధాని మోడీ వద్దకు వెళతాయి. మోడీ, షా ద్వయం పూర్వాపరాలు, లాభనష్టాలు బేరీజ్ వేసుకొని ఓ నిర్ణయానికి వస్తారు. ప్రభుత్వం తమ తప్పును అంగీకరించి ప్రజల కోరిక మేరకు నడుచుకుంటే బాగుంటుంది,

# సిసిఐ పునరుద్ధరణపై మీ వైఖరి ఏంటి

## జిల్లా అభివృద్ధికి సిమెంట్ ఫ్యాక్టరీ అతి ముఖ్యం
## సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేత కెటిఆర్ లేఖ


**హైదరాబాద్,**

ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి సీసీఐ పునరుద్ధరణ కీలకమని.. రూ. 250 కోట్ల రాష్ట్ర వాటాతో పునరుద్ధరణ సాధ్యమేనని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే జాప్యానికి కారణమన్న కేటీఆర్ సీసీఐ పునరుద్ధరణపై రేవంత్ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధి లోపం వల్లే జాప్యం జరిగిందని.. సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇటీవలే సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీసీఐ సాధన సమితి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు / ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసిందని తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశాం. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ఎ÷-లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ప్లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# రోహిత్ రిటైర్ ప్రచారంలో నిజం లేదు

తొలి రెండు వన్డేల్లో రోహిత్ శర్మ విఫలం అయ్యాడు. దాంతో అతడి రిటైర్మెంట్‌పై వార్తలు జోరుగా వచ్చాయి. మూడో వన్డే చివరిదంటూ కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే బీసీసీఐ పెద్దలతో రోహిత్ శర్మ సమావేశం అయినట్లు.. వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల్లో రోహిత్ శర్మ లేనట్లుగా వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు బీసీసీఐ తెలిపినట్లు.. మూడో వన్డే అనంతరం రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వీటిపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకబోతున్నాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పష్టత ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో వన్డే మ్యాచ్ తర్వాత రోహిత్ రిటైర్ అవుతాడంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్నవన్నీ కేవలం అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. రోహిత్ శర్మ భవిష్యత్తు గురించి జరుగుతున్న చర్చలపై దేవజిత్ సైకియా పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఆదివారం లార్డ్స్‌లో జరిగే మ్యాచ్ రోహిత్ కెరీర్‌లో చివరి మ్యాచ్ కాదు. జట్టు మేనేజ్‌మెంట్ కూడా ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదు. రోహిత్ భారత్ తరఫున వన్డేల్లో కొనసాగుతాడు. రాబోయే సిరీస్‌లకు కూడా అతడు అందుబాటులో ఉంటాడు" అని తెలిపారు. వన్డే జట్టులో రోహిత్ రెగ్యులర్ సభ్యుడని, సోషల్ మీడియాలో వచ్చే ఊహాగానాలను అభిమానులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జట్టు ప్రణాళికల్లో ఉన్నంత కాలం రోహిత్ సేవలు టీమిండియాకు అందుతాయని స్పష్టం చేశారు. మరోవైపు, రోహిత్ శర్మ భవిష్యత్తుకు సంబంధించిన అంతర్గత సమాచారం మీడియాకు లీక్ కావడంపై బీసీసీఐ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ జట్టుకు సంబంధించిన విషయాలపై మీడియాతో సంభాషించవద్దని బోర్డు సెలక్టర్లకు గట్టిగా సూచించింది. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ గెలవడమే తన తదుపరి లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటికే కెప్టెన్‌గా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలను అందించిన రోహిత్, ఆటగాడిగా వన్డే ప్రపంచ కప్‌ను కూడా ముద్దాడాలని చూస్తున్నాడు. అయితే, 40 ఏళ్లకు చేరువవుతున్న రోహిత్ శర్మ స్థానంలో, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే జట్టులో సిద్ధం చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భావిస్తున్నట్లు ప్రచారం సాగింది. దీనికి తోడు గత రెండు వన్డే మ్యాచ్‌ల్లో రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో, గంభీర్-రోహిత్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, అందుకే లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ వీడ్కోలు పలుకుతాడని ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రస్తుతానికి బీసీసీఐ ఇచ్చిన వివరణతో రోహిత్ భవిష్యత్తుపై అభిమానుల్లో ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి.





# జపాన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించిన పీవీ సింధు

భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు అరుదైన ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనాకు చెందిన మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫీయ్‌ను ఓడించి సింధు ఫైనల్‌లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్‌కు చేరడం కూడా సింధుకు ఇదే తొలిసారి కావడం విశేషం. సెమీఫైనల్లో సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. తొలి గేమ్‌లో చెన్ యుఫీయ్ నుంచి గట్టి పోటీ ఎదురైనా కీలక సమయంలో అద్భుత ఆటతో 21-19 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో కూడా ఆధిపత్యం కొనసాగించిన సింధు 15-10 ఆధిక్యంలో ఉండగా యుఫీయ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఇబ్బంది పడింది. చివరకు ఆమె రిటైర్డ్ హర్ట్‌గా మ్యాచ్ నుంచి తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో సింధు మరో ముఖ్యమైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. చెన్ యుఫీయ్‌పై ఆమె చివరిసారి 2019లో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు జపాన్ ఓపెన్ సెమీస్‌లో గెలిచి ఆ పరాజయాల పరంపరకు తెరదించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత యుఫీయ్‌పై మరోసారి విజయం నమోదు చేయడం సింధుకు ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభంలో యుఫీయ్ కొంత ఆధిక్యం సాధించినా సింధు వెంటనే పుంజుకుంది.

# పీఎం శ్రీ పథకం ప్రభుత్వ పాఠశాలలకు వరం...

## నాణ్యమైన విద్యే పీఎం శ్రీ లక్ష్యం డికె.స్నిగ్ధ రెడ్డి




ఈ రోజు గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం దగ్గర ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలను పరిశీలించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ఈ సందర్భంగా డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ.పీఎం శ్రీ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ పథకం ప్రభుత్వ పాఠశాలలకు వరం లాంటిదని డికె. స్నిగ్ధరెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది. 2022లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాలతో పథకాన్ని రూపొందించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు గ్రంథాలయాలు ,ప్రయోగశాలలు ఏర్పాటు అధునాతన మరుగుదొడ్ల నిర్మాణంస్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ బోధన సౌకర్యాలుఆధునిక సైన్స్, గణితం, కంప్యూటర్ ల్యాబ్‌లుగ్రంథాలయం లైబ్రరీ అభివృద్ధి పరిశుభ్రమైన తాగునీరు,నైపుణ్యాభివృద్ధి వెల్‌నెస్ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.. ప్రతి ఒక్కరు చదువుకుంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ,మహిళ మోర్చా అధ్యక్షుడు సమత గౌడ్,కౌన్సిలర్ శాలన్న,బిజెపి సీనియర్ నాయకుడు నర్సన్ దొడ్డి కృష్ణ రెడ్డి ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పరమేశ్వర రెడ్డి ,వీర వసంత రాయడు, రామన్ గౌడ్, వెంకటేష్, రాజాచారి తదితరులు ఉన్నారు...

## జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ .. కలెక్టర్....

### – వేగ నియంత్రికలు, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి...

### – జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....




జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ తయారు కావాలని, దీనికిగాను అధికారుల సమన్వయం ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్ అండ్ బి ఈఈ శంకర్,ఆర్ అండ్ బి , పోలీస్ ,నేషనల్ హైవే తో కలిసి జిల్లా కలెక్టర్ రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ ను జీరో యాక్సిడెంట్ జోన్ గా తీర్చిదిద్దాలని ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.జాతీయ రహదారులపై భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యం అని చెప్పారు ప్రజల ప్రాణ రక్షణ ధ్యేయంగా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను నివారించడం కోసం అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నేషనల్ హైవేస్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను పార్క్ చేయడం, పెట్రోలింగ్ వాహనాల ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం, నేషనల్ హైవేస్ లలో అక్రమంగా స్థలాలను ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు గానీ, ఫ్లెక్సీలు వేయడం గానీ చేసినట్లయితే నోటీసులు జారీ చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవేస్ ల వద్ద పెట్రోల్ బంకులకు గాని, షాపులకు గాని లైసెన్సులు జారీ చేయు విషయంలో నిబంధనలను పాటించాలన్నారు. నేషనల్ హైవే టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ప్రమాదాల నివారణకు అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు.

అలాగే రోడ్డు భద్రతా ప్రమాణాల్లో భాగంగా బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు, లైటింగ్, బారికేడ్లు, రేడియం స్టిక్కర్స్, స్పీడ్ కంట్రోలింగ్ సంబంధిత విషయాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.అదే విధంగా వడియారం ప్రాంతంలో రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రామాయంపేట జంక్షన్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక నిబంధనలతో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు ప్రజలు సాఫీగా ప్రయాణం సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఐ ఆర్ సి (ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ) నిబంధనల ప్రకారం, జిల్లాలోని అన్ని పాఠశాలల సమీపంలో వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డులు, అవసరమైన రోడ్డు భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ, పాదచారుల భద్రత, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు.జిల్లాలోని జాతీయ రహదారి–పరిధిలో నిర్వహించిన సంయుక్త తనిఖీలో రహదారి వెంట రోడ్డు భద్రతా సూచికలు (సిగ్నజెస్ ), పేవ్‌మెంట్ మార్కింగ్స్, డిలినేటర్లు, హజార్డ్ మార్కర్లు, మీడియన్ బ్యారియర్లు అందుబాటులో ఉన్నాయన్నారు.డబుల్ ఆర్మ్ స్ట్రీట్ లైటింగ్, అదనపు రోడ్ స్టడ్స్, రంబుల్ స్ట్రిప్స్, పేవ్‌మెంట్ మార్కింగ్స్, ఇతర రహదారి భద్రతా మెరుగుదల పనులు ఇప్పటికే పలు గుర్తించిన ప్రాంతాల్లో పురోగతిలో ఉన్నాయని వివరించారు.ఈ చర్యల ద్వారా ఎన్‌హెచ్–163 మార్గంలో ప్రయాణించే ప్రజలకు మరింత సురక్షితమైన ప్రయాణ వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

“రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో అమలు చేస్తున్నాం” అని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్ బీ ఈఈ శంకర్ నేషనల్ హైవేస్ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి.....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



మెదక్ జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్లోని కలెక్టర్ ఛాంబర్ లో గత ఐదు రోజుల నుంచి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యటించిన పర్యాటక కన్సల్టెంట్ శవంతి గుప్త, భువన్, జిల్లా పర్యాటకశాఖ అధికారి రమేష్, ఈ డి యం సందీప్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఐదు రోజులుగా మెదక్ జిల్లా వ్యాప్తంగా నర్సాపూర్ అర్బన్ పార్క్, మెదక్ ఖిల్లా, మెట్ల బావి, బార కమాన్, పోచారం, వేల్పుగొండ తుంబురేశ్వర ఆలయం, చందంపేట, పాపన్నపేట కోటలు, కోముటూరు మజీద్, లను పరిశీలించి, వారి అనుభవాలను పర్యాటకశాఖ కన్సల్టెంట్ శవంతి గుప్త,భవన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను వారసత్వ, ఆధ్యాత్మిక, పర్యావరణ, ప్రదేశాలుగా విభజించి జిల్లా పర్యాటక అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి. నివేదించాలన్నారు.నివేదికలు సిద్ధం చేయాలని, అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందరి సహకారంతో టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ సమగ్ర సర్వేను పరిశీలించిన...- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్.....



మండల కేంద్రమైన కొల్చారంలో, చిన్న ఘనాపూర్ గ్రామాలలో బుధవారం గ్రామపంచాయతీ (ఎస్ ఐ ఆర్) ఓటర్ సమగ్ర సర్వే పై ఓటర్ డిజిట్యేషన్ ఎలా జరుగుతుందని విషయాన్ని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఆదేశాల మేరకు నేడు పర్యవేక్షించడం జరిగిందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ తెలిపారు. అలాగే మండలంలోని బిఎల్ఎ సూపర్వైజర్లకి రోజువారి నివేదిక ఏ విధంగా సమర్పించాలని దానిపై వారికి దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్నగాపూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ గంగసాని మహేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ ప్రవీణ్ రెడ్డి, చిన్న ఘనాపూర్ ఉప సర్పంచ్ నర్సింలు, రమేష్, నాగరాజు, బిఎల్వోలు అశోక్ , శ్రావణ్ , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై దాడి అప్రజాస్వామికం.

### సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్,ఆత్మ కమిటీ అధ్యక్షుడు పూజల గోపికృష్ణ

నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ వ్యవహారంపై నిలదీసినందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై మోడీ ప్రభుత్వం దాడి చేయడం అప్రజాస్వామికం అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్,పూజల గోపికృష్ణ మండిపడ్డారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామి సిద్దిపేట నియోజకవర్గ హరికృష్ణ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఢిల్లీలో నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం. విపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ మోదీ ఇంటి దగ్గర ధర్నా చేయడంతో ఆయనను దాడి చేసి గాయపరిచినందుకు నిరసనగా సిద్దిపేట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో నాయకులు విద్యార్థులు విక్టరీ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ పూజల గోపికృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణం అని అన్నారు. విషయం తెలుసుకున్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అరెస్ట్ చేయడం బాధాకరం అని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చేత జులుం ప్రదర్శించడం సరికాదు అని అన్నారు. ఈ చేష్టలతో బిజెపికి కేంద్రంలో గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయి జాగ్రత్త అని హెచ్చరించారు. నీట్ పరీక్షపత్రాలు అమ్ముకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం విద్యార్థుల తప్ప అని ప్రశ్నించారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ అవుతున్నాయి అని అన్నారు. నీట్ పరీక్ష పత్రాలను లీకేజీపై నైతిక భాధ్యత వహించి కేంద్ర బీబీఎం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఎన్నోసార్లు నీట్ పరీక్ష పత్రం లీకేజీ అయినా ఇప్పటివరకు నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై ప్రధాని మోదీ మాట్లాడకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. విద్యార్థులపై దాడితో బిజెపికి మోదీ ప్రభుత్వానికి గడ్డు కాలం మొదలైంది అని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు అని అధికారం ఉంది అని దుర్వినియోగం చేస్తూ ప్రజలు విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదు అని అన్నారు. దేశంలో రోజురోజుకు లా అండ్ ఆర్డర్ వ్యవస్థ దెబ్బతింటున్నది అని విపక్ష నేత రాహుల్ గాంధీ గారికి రక్షణ లేకుండా పోయింది అని అన్నారు.వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ రావడం ఖాయం అని అన్నారు. ప్రజలు ఇచ్చే తీర్పుతో మోదీకి చెంపపెట్టులాగా ఉండాలి అని అన్నారు. దేశ ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే విద్యార్థులపై దాడి చేసిన మోదీ పాపం ఊరికే పోదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఖలీముద్దీన్, దాస అంజయ్య, గంప మహేందర్, మార్కా సతీష్, రాజ్ బహదూర్ రెడ్డి, మీసం నాగరాజ్ ,ఎల్లా శ్రీనివాస్ రెడ్డి, షాబుద్దీన్, మెరుగు రాజు, సంతోషి, రైసుద్దీన్, వాహబ్ ,గయాస్, హర్షద్, దస్తగీర్, వంశీ,బొమ్మల ప్రవీణ్, ప్రభాకర్, విజయ్, ఆతిఫ్, సుధీర్, దేశెట్టి నరేష్, పవన్, రియాజ్ ,కర్ణాకర్, బిక్షపతి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## హాస్టల్ లో చుక్కల దుప్పి :





భీమారం(మంచిర్యాల),అర్జున్ సమాచారం, జూలై 22

చుక్కల దుప్పి కుక్కల దాడి నుంచి తప్పించుకునే క్రమంలో ఒక జనావాసాల్లోకి వచ్చి బి.సి హాస్టల్ లోకి దూరింది.బుధవారం ఉదయం కుక్కల గుంపు వెంటాడటంతో భయాందోళనకు గురైన ఒక చుక్కల దుప్పి, ప్రాణభయంతో బీమారంలోని బి.సి. బాయ్స్ హాస్టల్ ప్రాంగణంలోకి పరుగులు తీసింది. హాస్టల్లో దుప్పిని గమనించిన స్థానికులు, విద్యార్థులు వెంటనే సమాచారాన్ని అటవీశాఖ అధికారులకు అందించారు.సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ బీట్ ఆఫీసర్లు జి. బానేష్, బి. శ్రీకాంత్ లతో కూడిన బృందం క్షణాల మీద ఘటనా స్థలానికి చేరుకుంది. స్థానిక గ్రామస్థుల సహకారంతో అటవీ అధికారులు ఎంతో సమయస్ఫూర్తితో, జాగ్రత్తగా దుప్పికి ఎలాంటి గాయాలు కాకుండా పట్టుకున్నారు.అనంతరం పట్టుబడిన చుక్కల దుప్పికి ప్రాథమిక పరిశీలన చేసి, క్షేమంగా సమీప దట్టమైన అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లి సురక్షితంగా విడిచిపెట్టారు. సమయానికి స్పందించి దుప్పి ప్రాణాలు కాపాడిన అటవీ అధికారులను, గ్రామస్థులను స్థానికులు అభినందించారు.

## చెన్నూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక దత్తత దినోత్సవం




అర్జున్ సమాచారం, మంచిర్యాల ప్రతి నిధి, జూలై 22:

నేడు చెన్నూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు జాతీయ పతాకం ప్రాముఖ్యత దాని గొప్పదనాన్ని తెలియజేసే అవగాహన కార్యక్రమం మరియు వ్యాసరచన పోటీలు చెన్నూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ నాగ చంద్రావు గారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడుతూ మా కళాశాల విద్యార్థులకు జాతీయ పతాక ఆమోదయ దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు పెట్టినందుకు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థి అనిత రాణి, ద్వితీయ బహుమతి సమత, తృతీయ బహుమతి పావని లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ వారి ధర్మపత్ని విశాల గారు,జోన్ చైర్ పర్సన్ లయన్ జాడీ తిరుపతి,జిల్లా క్యాబినెట్ సభ్యుడు లయన్ మోదంపురం వెంకటేశ్వర్,క్లబ్ కోశాధికారి లయన్ సౌడం శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్గటూర్: హరితహారం చెట్టు నరికిన వ్యక్తికి జరిమానా

జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం జులై 23::

వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా రోడ్డుపై ఉన్న హరితహారం చెట్టును నరికి పర్యావరణానికి నష్టం కలిగించిన జక్కుల నర్సయ్య అనే వ్యక్తిపై గ్రామ పంచాయతీ చర్యలు తీసుకుంది. పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ రూ. 2,500 జరిమానా విధించారు. గ్రామంలో చెట్ల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, హరితహారం మొక్కలు లేదా చెట్లను ధ్వంసం చేసే వారిపై పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# నీట్ పేపర్ లీక్‌పై కాంగ్రెస్ నిరసన

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

### ముగ్గురు హైదరాబాద్ వాసులు మృతి



**హైదరాబాద్(అర్జున్ సమాచారం ప్రతినిధి. జూలై 22)**

అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి చెందారు. షేక్ అబ్దుల్ నవీద్, నజేయా సల్మా దంపతులు, వారి ముగ్గురు పిల్లలు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో నజేయా సల్మా (45), కుమార్తె నిహాయాన్ షేక్ (19), కుమారుడు ఉమర్ షేక్ (14) అక్కడికక్కడే మృతి చెందారు. షేక్ అబ్దుల్, ఐదేళ్ల కుమార్తె ఖదీజా తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నగరంలోని సైదాబాద్ లోని వాణి నగర్ కు చెందిన షేక్ అబ్దుల్ నవీద్ అమెరికాలో ప్రముఖ ఫార్మా కంపెనీ మెర్క్ లో డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

## ప్రియాంక గాంధీ తో కలిసి'సేవ్ లైవ్స్..స్టాప్ నీట్' నినాదాలతో నిరసన తెలిపిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ




**న్యూఢిల్లీ: (అర్జున్ సమాచారం ప్రతినిధి, జూలై 22)**

సేవ్ లైవ్స్..స్టాప్ నీట్'.అంటూ నినాదాలు చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీతో కలిసి నిర్వహించిన ఈ నిరసనలో ఎంపీ నల్ల దుస్తులు ధరించి కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.నీట్ పరీక్షలు, విద్యార్థుల భవిష్యత్తు, వైద్య విద్యలో నెలకొన్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.'మన పిల్లల భవిష్యత్తు అమ్మకానికి కాదు' అని నినాధం ఇస్తూ, విద్యార్థుల హక్కులు మరియు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఎంపీ స్పష్టం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ఎంపీలు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## కొత్త పెన్షన్ల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### హామీలు వెంటనే అమలు చేయాలని బీజేపీ నేత మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**

కొత్త సామాజిక భద్రత పెన్షన్ల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ పెద్దపల్లి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. భర్తలను కోల్పోయిన వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెన్షన్ కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు.ఎన్నికల సమయంలో వృద్ధాప్య పెన్షన్‌ను రూ.4,000కు, వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించినా ఆ హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, లేకపోతే వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మొలుమూరి శ్రీనివాస్ హెచ్చరించారు.



## రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టును ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మ దహన యత్నం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**





నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ అరెస్టును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు నాయకత్వంలో కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా, సమాచారం అందుకున్న ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై నరేష్ ఆధ్వర్యంలోని పోలీసులు అక్కడికి చేరుకుని దిష్టిబొమ్మను తొలగించి ఆందోళనకారులను చెదరగొట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మాట్లాడుతూ, దేశంలో గత 12 ఏళ్లలో పలుమార్లు ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయని, కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. నీట్ పరీక్ష లీకేజీ వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ ఘటనలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ప్రశ్నపత్రాల లీకేజీలపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, బాధిత విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే నిరసన వ్యక్తం చేసిన ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును అప్రజాస్వామిక చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు నూగిల్ల మల్లన్న, బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాష్‌రావు, కూర మల్లారెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, కొమ్ము పోచాలు, సింగిల్ విండో చైర్మన్లు సామ రాజేశ్వర్‌రెడ్డి, చిలుక సతీష్, ముత్యాల నరేష్, కళ్లేపల్లి జానీ, మండల పార్టీ అధ్యక్షులు గాజవేన సదయ్య, భూషణవేణ సురేష్ గౌడ్, బూతగడ్డ సంపత్, వేగోలం అబ్బయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రాజేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. భావితరాలకు ఆక్సిజన్ పంచుదాం

### రామగిరి ఖిల్లా రహదారిలో హరితహారం కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**





మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం, ఆక్సిజన్ అందించాలని రామగిరి ఎంపీడీఓ బద్రి శైలజరాణి, గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. బుధవారం రామగిరి ఖిల్లాకు వెళ్లే రహదారిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఏటా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలని, వర్షాకాలంలో మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఖిల్లా రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.హరితహారం కార్యక్రమం కేవలం మొక్కలు నాటడానికే పరిమితం కాదని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించే మహత్తర కార్యక్రమమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులను తగ్గించడంలో మొక్కల పెంపకం కీలకమని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు మొక్కలు నాటి వాటికి నీరు పోసి రక్షణ చర్యలు చేపట్టారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటి వద్ద, ప్రతి సంస్థలో మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రాపు ప్రవళిక ప్రశాంత్, హార్టికల్చర్ ప్రిన్సిపాల్ ప్రణీత్, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్, వార్డు సభ్యుడు కలవేన పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన రాజాపూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**





రామగిరి మండలం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య , ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పచ్చని రాజాపూర్ గ్రామ నిర్మాణానికి సహకరించాలి. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత” అని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరపు కిరణ్, వార్డు సభ్యులు కన్నూరి శశికుమార్, కాదాసి ఓదెమ్మ--రమేష్, పంచాయతీ అసిస్టెంట్ కన్నూరి కిరణ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాటేటి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ ఉగ్గె మంగ, గ్రామపంచాయతీ సిబ్బంది పొట్ల బానయ్య, కాల్వ సదానందం, తోకల లింగయ్యతో,నరేష్ పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: ప్రజా సంఘాల డిమాండ్

### నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని మంథనిలో నిరసన

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**

మంథని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష అంశంపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసుల చర్యలను ఖండిస్తూ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపై టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, రబ్బర్ బుల్లెట్లను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.నీట్ పేపర్ లీకేజీ ఘటన జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ మంత్రికి మద్దతుగా నిలవడం విచారకరమని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత గత కొంతకాలంగా రాజీనామా కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పట్టించుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, అఖిల్, మహేందర్, రణధీర్, మనోజ్, సాయి కిరణ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరసన కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి .. ఎమ్మెల్యే

**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం జులై 23::**


ఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రియాంక గాంధీ గార్ల అక్రమ అరెస్టును నిరసిస్తూ జగిత్యాల తహసీల్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,స్థానిక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,జిల్లా లైబ్రరీ చైర్మెన్ దినేష్ ,ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,వివిధ హోదాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA





# అల్లు అర్జున్-లోకేష్ మూవీకి హీరోయిన్ ఫిక్స్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో దేశవ్యాప్తంగా అత్యంత బిజీగా ఉన్న స్టార్ హీరోల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. 'పుష్ప' ఫ్రాంచైజీతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బన్నీ, తన తదుపరి సినిమాలను కూడా భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పలువురు స్టార్ దర్శకులతో ఆయన ప్రాజెక్ట్‌లు ప్రకటించగా, అందులో దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించనున్న చిత్రం అభిమానుల్లో విపరీతమైన అంచనాలు పెంచింది. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచే సినీ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. లోకేష్ కనగరాజ్ స్టైలిష్ యాక్షన్ టేకింగ్, అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే మరో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది





# జన నాయగన్‌తో పూజా హెగ్డేకు షాక్..

రిలీజ్‌కు ముందు డైరెక్టర్ హెచ్.

## వినోద్ సంచలన వ్యాఖ్యలు!

దళపతి విజయ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జన నాయగన్' చిత్రం గురువారం (జూలై 23) ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ నటించిన తొలి చిత్రం కావడంతో పాటు, ఆయన కెరీర్‌లో చివరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దర్శకుడు హెచ్. వినోద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటికే 'జన నాయగన్' చిత్రం తెలుగులో ఘన విజయం సాధించిన 'భగవంత్ కేసరి' కథ ఆధారంగా రూపొందిందనే ప్రచారం జరిగింది. తాజాగా దీనిపై స్పందించిన దర్శకుడు హెచ్. వినోద్, ఆ వార్తల్లో కొంత నిజం ఉందని అంగీకరించారు.

# సకుటుంబ వినోదం హాయ్

అగ్ర కథానాయిక నయనతార, యువహీరో కెవిన్ జంటగా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్'. విష్ణు ఎడ్విన్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'చక్కటి హాస్యం, కుటుంబ బంధాలు, భావోద్వేగాల సమాహారంగా సాగే ఫీల్‌గుడ్ మూవీ ఇది. ఎలాంటి విలన్ పాత్ర లేకుండా ఆద్యంతం వినోదంతో ఆకట్టుకుంటుంది. చెన్నై, కోయంబత్తూర్, పొల్లాచ్చి నేపథ్యంలో కథ సాగుతుంది. నయనతార పాత్ర నవ్యరీతిలో ఉంటుంది' అని చెప్పారు. ఈ సినిమాకు నయనతార ఓ నిర్మాతగా వ్యవహరిస్తున్నది. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో పతాకాలపై విఘ్నేష్ శివన్, ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మిస్తున్నారు.



# ధనుష్ కోసం 'లెనిన్' దర్శకుని కథ?

'లెనిన్'తో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి, తన తదుపరి సినిమాపై ఫోకస్ పెట్టారు. రూరల్ బ్యాక్‌డ్రాప్ కథతో 'లెనిన్'ని తెరకెక్కించిన ఆయన.. తన నెక్ట్స్ సినిమాకు కూడా అదే నేపథ్యాన్ని ఎంచుకున్నట్టు సమాచారం. అయితే.. ఈసారి పాత్రలు, భావోద్వేగాలు కొత్తగా ఉంటాయట. తమిళ అగ్ర నటుడు ధనుష్ ఇమేజ్‌కి సరిగ్గా సరిపోయేలా మురళీకిశోర్ ఈ కథను డిజైన్ చేశారట. త్వరలోనే ధనుష్‌కి కథ వినిపించనున్నట్టు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.



# మెగా 158లో చిరంజీవికి విలన్‌గా శరత్‌కుమార్...

## 35 ఏళ్ల తర్వాత మళ్లీ అదే కాంబో!

మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో జోరు కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన మన శంకర వరప్రసాద్ గారుతో కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న ఆయన, ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న 'విశ్వంభర' విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న 'మెగా 158' (వర్కింగ్ టైటిల్) షూటింగ్ శరవేగంగా సాగుతోంది. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి-బాబీ కాంబినేషన్ మరోసారి రిపీట్ అవుతుండటంతో ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో చిరంజీవికి ఎదురుగా నిలిచే పవర్‌ఫుల్ విలన్ పాత్ర కోసం కోలీవుడ్ సీనియర్ నటుడు శరత్‌కుమార్‌ని చిత్రబృందం ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. నిజ జీవితంలో చిరంజీవి, శరత్‌కుమార్ అత్యంత సన్నిహిత మిత్రులు. వీరిద్దరూ గతంలో 'గ్యాంగ్ లీడర్' (1991), 'స్టూవర్ట్‌పురం పోలీస్ స్టేషన్' చిత్రాల్లో కలిసి నటించారు.





## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**బీఎల్ఏ సూపర్వైజర్ల సమావేశంలో దుద్దిళ్ల శ్రీను బాబు పిలుపు**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:**



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ సూపర్వైజర్ల సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను ప్రతి గ్రామం, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు



కావడంతో పాటు, తప్పులను సకాలంలో సరిదిద్దేలా బీఎల్ఏ సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, లోపాలు లేకుండా రూపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నాగేపల్లిలో ఘనంగా శ్రీ మడేలయ్య స్వామి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్**





**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో వారి కులదైవమైన శ్రీ మడేలయ్య స్వామి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రజక సంఘం పెద్దలు, సభ్యులు సర్పంచ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ఈ పవిత్ర కార్యక్రమానికి తనను ఆహ్వానించిన రజక సంఘం పెద్దలు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ మడేలయ్య స్వామి కృపతో నాగేపల్లి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగేపల్లిలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు

**జేసీబీతో చెత్త తొలగింపు పనులను పరిశీలించిన సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని 10వ వార్డులో పేరుకుపోయిన చెత్త, డ్రైన్లలోని చెత్తాచెదారాన్ని జేసీబీ సహాయంతో తొలగించే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ స్వయంగా పాల్గొని పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యులు కాటా రాధ--బాపు పాల్గొని పారిశుద్ధ్య చర్యల్లో భాగస్వాములయ్యారు. గ్రామ ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.



# విధుల్లో మానవత్వం చాటిన పోలీసులు

**ప్రమాద బాధితులను కాపాడి ఆసుపత్రికి తరలింపు.. పోలీసుల సేవలకు ప్రశంసలు**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**







రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని ఎన్టీపీసీ క్రషర్‌నగర్ రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలీసులు మానవత్వాన్ని చాటుతూ వేగంగా స్పందించి ప్రమాద బాధితులను రక్షించి ఆసుపత్రికి తరలించారు. గోదావరిఖని వైపు వెళ్తున్న ఓ లారీకి టైరు పంక్చర్ కావడంతో దానిని రోడ్డుపై నిలిపి ఉంచారు. అదే సమయంలో ఛత్తీస్‌గఢ్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ వెనుక నుంచి లారీని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు డీసీఎం వ్యాన్ క్యాబిన్ పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. అదే సమయంలో నైట్ పెట్రోలింగ్‌లో ఉన్న గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసి, గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారనే విషయాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం అందించిన పోలీసు అధికారుల సేవలను స్థానిక ప్రజలు అభినందించారు.

# మంథని అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 21:**





పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంథని పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రధాన రహదారి విస్తరణకు స్వచ్ఛందంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోకి ప్రవేశం నుంచి ప్రధాన రహదారిలో ప్రమాదకర మూల మలుపులు లేకుండా చర్యలు తీసుకోవాలని, దుకాణాల ముందు సక్రమంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలను స్వీకరించి అమలు చేస్తామని తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు, భూములు కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని మంత్రి కోరారు. పుష్కరాల నాటికి మంథని మున్సిపల్ పరిధిలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, నాసిరకం పనులకు అవకాశం ఇవ్వొద్దని ఇరిగేషన్, రోడ్లు-భవనాలు, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దుద్దిళ్లపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర విమర్శలు

**పోలీసుల తీరుపై ఆగ్రహం.. అధికారంలోకి వస్తే కేసులపై సమీక్ష చేస్తామని వ్యాఖ్య**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై, అలాగే పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీజీ టీవీ అధినేత పూదరి సత్యనారాయణ గౌడ్ నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతోందని, ప్రజలు రాజ్యాంగం తెలుసుకుని అభివృద్ధి చెందకుండా అడ్డుకునే విధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మంత్రి హోదాలో ఉన్న సమయంలో తనపై అనేక కేసులు నమోదు చేయించడమే కాకుండా రౌడీషీట్ కూడా తెరిపించారని విమర్శించారు. పూదరి సత్యనారాయణ గౌడ్‌పై ఇప్పటికే అనేక కేసులు నమోదు చేశారని, జూన్ 9న నమోదైన కేసు విషయంలో ముత్తారం పోలీస్ స్టేషన్ కేసు అయినప్పటికీ రామగిరి పోలీసులు ఆయన ఇంటికి వెళ్లారని అన్నారు. కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండటాన్ని పోలీసులపై దాడి చేసేందుకు కూడగట్టుకున్నారని కేసు నమోదు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ ఘటనలో పూదరి తల్లిపై దౌర్జన్యం జరిగిందని ఆరోపించారు. సత్యనారాయణ గౌడ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి 42 రోజులుగా పోలీసులు ప్రయత్నిస్తున్నారని, దీనిపై మంత్రి పోలీసు అధికారులను దుర్భాషలాడారని ఆరోపించారు. హైకోర్టులో ఈ కేసులపై పోలీసులకు తీవ్ర వ్యాఖ్యలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రస్తుతం నమోదైన కేసులన్నింటిపై సమీక్ష నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పుట్ట మధూకర్ హెచ్చరించారు. ప్రజల కోసం పోరాడేవారికి న్యాయం తప్పకుండా దక్కుతుందని, పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ధన్వాడ పాఠశాల వంటి అభివృద్ధి పనులు కూడా పూర్తిచేయలేదని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, నియోజకవర్గ ప్రజలు వాస్తవాలను గమనించాలని పిలుపునిచ్చారు.



## ఈనెల 25న కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభ

**పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 22:**

ప్రజా గాయకుడు, విప్లవ సాంస్కృతిక యోధుడు, ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఎస్‌సీసీడబ్ల్యూయూ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రజా గాయకుడిగా, విప్లవ సాంస్కృతిక యోధుడిగా ఐదు దశాబ్దాల పాటు ప్రజా



ఉద్యమాలకు సేవలందించిన అరుణోదయ నాగన్న జూలై 3న కన్నుమూయడం ఉద్యమాలకు తీరని లోటన్నారు. కష్టజీవుల జీవితాలను ప్రతిబింబించే ఆయన పాటలు శ్రమజీవుల పోరాటాలకు ఆయుధాలుగా మారాయని చెప్పారు. వీర తెలంగాణ, శ్రీకాకుళం, గోదావరి లోయ తదితర ప్రజా ఉద్యమాలకు తన గానంతో నాగన్న ప్రేరణగా నిలిచారని పేర్కొన్నారు. కళ ప్రజల కోసమే అనే భావజాలంతో జీవితాంతం ఉద్యమాలకు అంకితమై, క్రమశిక్షణ, నిరాడంబర జీవనంతో ఆదర్శ కళాకారుడిగా నిలిచిన నాగన్న ఆశయాలను నేటి కళాకారులు ఆదర్శంగా తీసుకోవాలని వెంకన్న పిలుపునిచ్చారు. ఈ నెల 25న జరిగే సంతాప సభకు విప్లవ భావజాలం కలిగిన ప్రజలు, కళాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కే. మోహన్, ఓదేలు, శ్రీనివాస్, కనకలక్ష్మి, రాధ, ఓదెమ్మ, రాజ్యలక్ష్మి, విజయ, సావిత్రి, ఎం. లక్ష్మి, కే. లక్ష్మి, స్వప్న, పద్మ, సరోజన, రాజు, రాజన్న, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.